పోలింగ్ బూత్‌ల పరిశీలన

కర్లపాలెం: ఓటర్ల జాబితాలలో సవరణలు పారదర్శకంగా ఉండాలని ఎన్నికల సంఘం నియమించిన ప్రత్యేక పరిశీలకుడు పోల భాస్కర్ తెలిపారు. ఏట్రవారిపాలెంలోని 134, 135 పోలింగ్ బూత్‌లను పరిశీలకుడు పోల భాస్కర్ బుధవారం సందర్శించారు. తహసీల్దార్ కేశవ నారాయణరావు, బీఎల్‌ఓలు ఉన్నారు.

మాంట్‌ఫోర్ట్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్‌కుమార్

రేపల్లె: విద్యార్థి వయస్సు నుంచే సేవాగుణం అలవరుచుకోవాలని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సి పాల్ బ్రదర్ కిరణ్ కు మార్ అన్నారు. పట్టణంలోని మోంట్‌ఫోర్ట్ హైస్కూలులో బుధవారం నిర్వ హించిన సెమీక్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని క్రీస్తు సందేశమిచ్చారు. ప్రతిఒక్కరూ సాటివారికి సాయం చేసే గుణాన్ని అలవరుచుకోవాలన్నారు. విద్యార్థులు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని నాటక ప్రదర్శన రూపంలో ప్రదర్శన చేశారు. క్రీస్తు భక్తి గీతాలను ఆలపించారు. ఫాదర్ ప్రసాద్ క్రీస్తు సందేశమిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాన్‌పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ప్రిన్సిపాల్ పి.సుధాకరరావు క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు క్రీస్తుసందేశాన్నిచ్చారు.

క్లాప్ మిత్రలకు అవగాహన

భట్టిప్రోలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య సంరక్షణ పథకాలు, బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని దావూరి వెంకట లలిత కుమారి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్లాప్ మిత్రలకు బుధవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఎంపీపీ లలిత కుమారి మాట్లాడారు. జెడ్పీటీసీ ఉదయ భాస్కరి, ఈవోపీఆర్డీ టి. ఉషారాణి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి



వలివేరు(వేమూరు): ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత గ్రామ సచివాలయం సిబ్బందిపై ఉందని వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు.నియోజకవర్గంలోని వలివేరు గ్రామ సచివాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రతి కుటుంబానికి చెప్పాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. సర్పంచ్ పందిపాటి ఏసు, మాజీ జడ్పీటీసీ గాదె శివరామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్యం

భట్టిప్రోలు: జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటివద్దకే వైద్యం అందిస్తున్నారని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. భట్టిప్రోలు సచివాలయం-1లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష లాంచింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సర్పంచ్ దారా రవికిరణ్మయి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, పాల్గొన్నారు.